05ATP04_05ATP04.qxd 04-08-2025 PM 11:58 Page 1



# తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష



తల్లిపాలు వారోత్సవాల కార్యక్రమంలో మాట్లాడుతున్న సిడిపిఓ వెంకట లక్ష్మమ్మ.



స్వచ్ఛం అంగన్వాడి కేంద్రాలకు ఎల్ఈడి టీవీలను పంపిణీ చేస్తున్న సి డిపిఓ వెంకట లక్ష్మమ్మ

నల్ల చెరువు ఆగస్టు 4 ప్రభాతవార్త:
మండల కేంద్రంలో ని నల్లచెరువు తూర్పు ఐసిడిఎస్ కార్యాలయ సిడిపిఓ వెంకటలక్ష్మిమ్మ. తల్లిపాలు వారోత్స వాలు కార్యక్రమానికి పాల్గొని నిర్వహించారు ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ. జిల్లా అధికారుల ఆదేశా ల మేరకు తల్లిపాలు వారోత్స వాలు కార్యక్రమాన్ని నిర్వహిం చామని. తల్లి పాలలో బిడ్డకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నా యని తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా లాగా పనిచేస్తుం దని తల్లిపాలు తాగే పిల్లలలో వేదశక్తి ఎక్కువగా ఉంటుందని తెలియజేశారు. సూపర్వైజర్ జయమ్మ మాట్లాడుతూ. తల్లిపాల వారోత్స వాలు1. నుండి 7. వరకు తల్లిపాలు వారోత్సవ కార్యక్ర మాలు జరుగు నని తల్లి బిడ్డ శ్రేయస్సు కోసం ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహార పదార్థాలు 25. కోడిగుడ్లు. పాలు 10.ప్యాకెట్లు. బాల సంజీ వని కిట్టు 1. బియ్యము బ్యాళ్లు పలు రకాల పౌష్టిగా ఆహార పదార్థాలను గర్భవతులు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని తల్లి ప్రసరించిన అరగంట నుండి బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని తల్లి బిడ్డ కు ఇన్ఫెక్షన్ రాకుండా పరిశుభ్రత పాటించాలని అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాన్ని తల్లులు సద్వినియం చేసుకొని పిల్లలను అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు అనంతరం కేంద్ర ప్రభుత్వం కొన్ని సెలెక్ట్ అయినా సెంటర్లకు స్వచ్ఛం అంగన్వాడి కేంద్రా లకు ఎల్ఈడి టీవీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలు. పిల్లల తల్లులు. జీఎం ఎస్టి పైమూన్.ఆశ కార్యకర్త కవిత. పాల్గొన్నారు

## ముర్రుపాలే మొదటి టీకా



ర్యాలి నిర్వహిస్తున్న ప్రజలు

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 4, ప్రభాతవార్త : పుట్టిన శిశువు పట్టించే ముర్రుపాలే మొదటి టీకా అని అంగన్వాడీ కార్యకర్త భారతి గర్భిణీ, బాలింతలకు సూచించారు. మండల పరిధిలోని కొండకమర్ల-4 కేంద్రంలో సోమవారం ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఆదేశాల మేరకు ప్రపంచ తల్లిపాల వారోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం పరిధిలోని లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. బిడ్డ ఆరోగ్యంగా ఎదగాలంటే తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. బిడ్డకు తల్లిపాలు ఇస్తే అటు తల్లి ఇటు బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. తల్లులు మంచి పౌష్టికాహారం తీసుకుని బిడ్డలకు పుష్టిగా పాలు ఇవ్వాలని అంగన్వాడీ కార్యకర్త భారతి సూచించారు. అనంతరం వీధులలో తల్లిపాలు ముద్దు డబ్బాపాలు వద్దు....ముర్రుపాలే మొదటి టీకా...ప్లాకార్డులు పట్టుకుని ర్యాలి నిర్వహించారు. కార్యక్రమంలో హెల్పర్ సులోచన, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ట్యాబులు ఇవ్వాలి



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీలు

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 4, ప్రభాతవార్త : కాలం చెల్లిన 2జీ సిమ్ములతో యూప్ల నిర్వహణ భారంగా మారిందని వీటి స్థానంలో 5జీ సామర్థ్యంతో పనిచేయగల అత్యాధునిక ట్యాబులు ఇవ్వాలని అంగన్వాడీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఓడిసి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నల్లమాడ, ఓడిసి, అమడగూరు మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు సోమవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సెల్ఫోన్లను వాపసు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన యాప్లలో లబ్ధిదారుల సమాచారాన్ని అప్లోడ్ చేయాలంటే 2జీ సిమ్ములు సపోర్ట్ చేయడం లేదన్నారు. మూరుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య మరీ అధికంగా ఉందని పాత సెల్ఫోన్లు ప్రభుత్వానికి సరెండెర్ చేస్తున్నామన్నారు. వీటి స్థానంలో 5జీ సామర్థ్యంతో పనిచేసే ట్యాబ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆకాశన్నంటుతున్న నిత్యావసర సరకులతో మాకు వచ్చే వేతనం ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. కుటుంబం జీవనం కడుభారంగా మారిందన్నారు. ప్రభుత్వం తక్షణం రూ 26 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు వీరికి సంఘీబావం తెలియచేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, అంగన్వాడీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ముర్రుపాలతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం



తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అమడగూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త
ముర్రుపాలతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యమని ఐసిడిఎస్ సూపర్వైజర్ పేర్కొన్నారు. అమడుగూరులోని ఐసిడిఎస్ కేంద్రంలో తల్లిపాల వారోత్స వాల కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాదేవి, ఎపిఎం భారతి, ఇఒఆర్డి రాజశేఖర్ మాట్లాడుతూ తల్లిపాల వారోత్స వాలు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా ముర్రుపాలు చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తాయన్నారు. తల్లిపాలపై ప్రతి ఒక్క మహిళ అవగాహన కలిగి వుండాలన్నారు. ఈ వారోత్స వాలు ఈ నెల 1 నుండి 7వతేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. చిన్నారులకు తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలను ప్రతి తల్లికి వివరించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మమత, కార్యకర్త రమాదేవి, అశోక్, తదితర కార్యకర్తలు, ఆయాలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాలకు ఆర్థిక సాయం చేయండి



పత్రిక ప్రకటన తెలిపిన ఎంపీడీవో రఘునాథ్ గుప్తా

నల్ల చెరువు ఆగస్టు 4 ప్రభాత వార్త : శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల అభివృద్ధి అధికారి రఘునాథ్ గుప్త సోమవారం ప్రకటన తెలిపారు పి.ఫోర్ కార్యక్రమం ను మండల స్థాయి నుండి సచివాలయల వరకు దీనిని పూర్తిగా చేర్చుటకు సచివాల యం సిబ్బంది ప్రజల్లోకి కి తీసుకెళ్లి మోటివేషన్ చేయాలని. పేద బంగారు కుటుంబాలకు ఎవరైనా దాతలు. ఎన్ ఆర్ఐలు కానీ. వ్యాపారవేత్తలు ఫ్యాక్టరీ వారు పారిశ్రామికవేత్తలు కాని, దాతలు ముందుకు రావాలని. బంగారు కుటుం బాలకు ఆర్థిక సాయి పరం గా కాని విద్య పరంగా కానీ ఏ విధంగా నైనా దాతలు ముందుకు రావాలని. ముందుకొచ్చిన దాతల పేర్లును నివేదికను ప్రభుత్వానికి పంపుతామని. తెలిపారు.

## ఆర్డీటి సేవలను పునరుద్ధరించాలని తహశీల్దార్కు వినతి



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అమడగూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త
ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్డీటి సేవలు పునరుద్ధరించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్కు వినతిపత్రం అందచేశారు. ముందుగా మండల కేంద్రంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నిత్యం కరువుతో అల్లాడుతున్న అనంతపురం జిల్లాలో ఫాదర్ విన్సెంట్ఫెర్రర్ ఆర్డీటి సంస్థ స్థాపించారన్నారు. ఈ సంస్థ ద్వారా ప్రజలకు ఎన్నో రకాలుగా సామాజిక సేవలు అందుతున్నాయని, నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అభ్యసించడంతో సహాయపడుతోందని, బత్తపల్లి ఆర్డీటి ఆసుపత్రిలో రోగులకు ఉచిత చికిత్స అందించడం జరుగుతోందని, ఇళ్లు లేని వారికి పక్కా ఇళ్లు నిర్మించడంతో పాటు చెక్డ్యాములు నిర్మించి అనేక రకాలుగా ఆర్డీటి సంస్థ విదేశాల నుండి వచ్చే నిధుల సహాయంతో అందరికీ చేస్తున్న మంచి సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారులకు తెలియ చేయాలన్నారు. ఎఫ్సిఆర్ఏ కింద ఆర్డీటి ఖాతాలను పునరుద్ధరిం చాలని, విద్యా, వైద్యం సహా అన్ని రంగాల్లో ఆర్డీటి సేవలు యదావిధంగా కొనసాగేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పి.సురేష్, ఓడిసి మండల ప్రధాన కార్యదర్శి వై.లక్ష్మీపతి, జై.లక్ష్మినారాయణ, జె.రమణమ్మ. ఈశ్వరమ్మ, సి.కళావతి, ఎం.గంగాద్రి, ఆదిలక్ష్మి, ఎంఆర్పిఎస్ మండల నాయకులు, తదితర ఆర్డీటి సభ్యులు పాల్గొన్నారు.

## మండలంలో రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో



కరపత్రాలను పంపిణీ చేస్తున్న వైసిపి నాయకులు

యాడికి, ఆగస్టు 4 ప్రభాతవార్త
మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు యాడికి మండల కేంద్రంతో పాటు మండలంలోని చింతాలయపల్లి, కమలపాడు గ్రామాల్లో సోమవారం రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, మండల కన్వీనర్ సంజీవరాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా సూపర్ సిక్స్ హామీలపై బాబు ఇచ్చిన మేనిఫెస్టో హామీలను క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో భోగతి బ్రహ్మానందరెడ్డి, పేరం రామిరెడ్డి, మల్లికార్జున, వాసుదేవరెడ్డి, లక్కు రామిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, హరీష్రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న సూర్యనారాయణ

యాడికి, ఆగస్టు 4 ప్రభాతవార్త
యాడికి మండల కేంద్రంలోని అగాపే వృద్ధాశ్రమంతో పాటు రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో సోమవారం శ్రీకాంత్, కూచి సూర్యనారాయణ కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. బడిగించిన తులసిరాముడు కుమారుడు శ్రీకాంత్ 15వ జన్మదినాన్ని పురస్కరించుకొని యాడికి ఆగాపే ఆశ్రమంలో, కూచి సూర్యనారాయణ తన తండ్రి వెంకటనారాయణ 6వవర్ధంతి సందర్భంగా అన్నదానం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద్, పరిమి కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, లక్ష్మీదేవి, శంకరయ్య, కొప్పుకుమారి, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## తూట్రాళ్లపల్లి గ్రామ నౌకరు మృతి

### - నివాళులర్పించిన గ్రామ సర్పంచు సంజీవరాయుడు



పార్థివదేహం వద్ద నివాళుల ర్పిస్తున్న గ్రామ సర్పంచు సంజీవరాయుడు

యాడికి, ఆగస్టు 4 ప్రభాతవార్త
మండలంలోని తూట్రాళ్ల పల్లి గ్రామపం చాయతీ గ్రామ నౌకరుగా విధులు నిర్వహి స్తున్న రామ కృష్ణ సోమవా రం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచు సంజీవరాయుడు ఆయన నివాసానికి చేరుకుని రామకృష్ణ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. అనంతరం అంత్యక్రియల కొరకు 15 వేల రూపాయలను డిప్యూటి తహశీల్దార్ శ్రీనివాసులు గ్రామనౌకరు కుటుంబసభ్యులకు అందచేశారు.

## విశేష అలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు



శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రిటౌన్,
ఆగస్టు 4 ప్రభాతవార్త
తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి సోమవారం విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రావణమాసం రెండవ సోమవారం పురస్కరించుకుని ఉదయం ఆలయ అర్చకులు మహేష్ శర్మ, రవిశర్మ, గంగాధర్శర్మలు స్వామి వారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో పాటు వెండి కవచంతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామికి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, చంద్రమోహన్నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమంపై తహశీల్దార్కు వినతి

తాడిపత్రిటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త
జర్నలిస్టుల సంక్షేమంపై ఏపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్కు స్థానిక జర్నలిస్టులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు అరికట్టాలన్నారు. జర్నలిస్టులకు ఆరోగ్య బీమా కల్పించాలని, జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మించాలన్నారు. అలాగే ఉచిత బీమా కల్పించాలని, జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చెయాలని తదితర అంశాలపై తహశీల్దార్కు వినతిపత్రం అందచేశారు.

## శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద అన్నదానం



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

పుట్లూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 94 సోమవారాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయం అభివృద్ధి చేయడానికి గాను ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్.ఓబులేసు, ఎంవి సుబ్బయ్య, మూలి హరినాథ్రెడ్డి, భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## దూదేకుల సేవా సంఘం అధ్యక్షునిగా హుస్సేన్పీరా



నూతనంగా ఎన్నికైన కోటేగంటి హుస్సేన్పీరా

తాడిపత్రిటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త
తాడిపత్రి నియోజకవర్గం నూర్భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం నూతన అధ్యక్షునిగా దూదేకుల కోటేగంటి హుస్సేన్పీరాను కార్యవర్గసభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తాడిపత్రి పట్టణం పుట్లూరు టిటిడి కళ్యాణమండపం దగ్గర వున్న నూర్భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం కార్యాలయంలో సోమవారం నూతన అధ్యక్షునిగా దూదేకుల కోటేగంటి హుస్సేన్పీరా, కార్యదర్శిగా హుస్సేన్పీరా, కోశాధికారిగా మహబూబ్సాబ్లను కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు హుస్సేన్పీరా మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన దూదేకుల సేవా సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. దూదేకుల (నూర్భాషా) సంక్షేమం కోసం కృషి చేస్తానని, తాడిపత్రి నియోజకవర్గంలోని దూదేకుల సమస్యల సాధనకు, దూదేకుల సేవా సంఘం అభ్యుదయానికి పాటు పడుతానని ఆయన తెలిపారు.

## ఆర్డీఓను కలిసిన హ్యూమన్ రైట్స్ జిల్లా ఉపాధ్యక్షులు



ఆర్డీఒకు పుష్పగుచ్చం అందచేస్తున్న గుత్త భాస్కర్నాయుడు

తాడిపత్రిటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త
హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు గుత్త భాస్కర్నాయుడు సోమవారం ఆర్డీఓ కేశవనాయుడును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కేశవనాయుడు మానవ హక్కుల సంఘం అంటే తమకు ఎంతో గౌరవం అని వారి సేవలు ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా వున్నాయని ఆయన తెలియచేయడం జరిగిందన్నారు.

## మైదుకూరు ఆంజనేయులుకు సన్మానం

తాడిపత్రిటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త
తాడిపత్రి పట్టణానికి చెందిన మైదుకూరు ఆంజనేయులు భారతీయ జనతాపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా సోమవారం ఆ పార్టీ తాడిపత్రి రూరల్ మైనార్టీ మోర్చా అధ్యక్షులు జమాల్వలి ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆంజనేయులును శాలువాలు, పూలమాలలతో సన్మానించి అభినందనలు తెలియచేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు యు.కృష్ణమోహన్రాజు, ప్రధాన కార్యదర్శి జె.ఓబిరెడ్డి, చంద్ర, మున్నా, మహబూబ్బాషా, అమీన్, ఎంఆర్పిఎస్ నాయకులు జి.లక్ష్మినారాయణ, హెచ్.లక్ష్మినారాయణ, ఆర్.వాసు, తదితరులు పాల్గొన్నారు.

## మట్కా బీటర్ అరెస్ట్ - రూ.15,130 స్వాధీనం

తాడిపత్రిటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త
తాడిపత్రి మండలం చిన్నపొలమడ గ్రామంలోని మఠం దగ్గర మట్కా నిర్వహిస్తున్న వేల్పుల రంగనాయకులు అనే వ్యక్తిని సోమవారం అరెస్ట్ చేసినట్లు సిఐ శివగంగాధర్రెడ్డి తెలిపారు. మట్కా నిర్వహిస్తున్నాడన్న సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేసి మట్కా నిర్వాహకుడు రంగనాయకులును అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 15,130 రూపాయల నగదు, మట్కా చీటీలు స్వాదీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## శ్రీచక్రభీమలింగేశ్వరునికి పంచామృతాభిషేకాలు



శ్రీచక్ర భీమ లింగేశ్వరున్ని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

పెద్దపప్పూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త
శ్రావణమాసం రెండవ సోమవారం పురస్కరించుకుని మండలంలోని చిన్నపప్పూరు గ్రామ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి ఉదయం అర్చకులు బాలసుబ్రమణ్యశర్మ పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీఅశ్వత్థనారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు అశ్వత్థానికి తరలివచ్చి శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ

### - విద్యార్థులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్న ఎంఈఓ

అగళి, ఆగస్టు 4 ప్రభాతవార్త



విద్యార్థులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్న ఎంఈఓ

అగళి మండల విద్యాధికారి కృష్ణమూర్తి రాజు ఇనగలూరు ప్రాథమిక ఆర్య పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ఎలా చదువుతున్నారన్న విషయాన్ని పరిశీలించారు. హాజరుపట్టీని పరిశీలించారు. మధ్యాహ్నభోజనం నాణ్యతగా ఉందా లేదో అనిపరిశీలించారు. భోజనం విద్యార్థులకు నాణ్యంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు ఇస్తోందని, మధ్యాహ్న భోజనంతోపాటు పుస్తకాలు, యూనిఫారం, షూలు, అన్ని అందిస్తోందని బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఎంఈఓ సూచించారు.

## ప్రారంభానికి ముందే అద్వానంగా స్త్రీ శక్తి భవనం

### - మరమ్మత్తు చేయిస్తే ఉపయోగకరం

అగళి, ఆగస్టు 4 ప్రభాతవార్త



అద్వానంగా ఉన్న స్త్రీ శక్తి భవనం

మండల కేంద్రమైన అగళిలో డిఆర్‌డిఏ వెలుగు కార్యాలయం పక్కలో స్త్రీ శక్తి భవనాన్ని నిర్మించారు కాని అది అద్వాన పరిస్థితికి చేరింది. ఫ్లోరింగ్‌తో పాటు కిటికీలు ధ్వంసం అయ్యాయి. అక్కడ సమావేశాన్ని నిర్వహించడానికి కూడా అనుకూలంగా లేకుండా పోయింది. ముఖ్యంగా మహిళా సంఘ సభ్యులు సమావేశాలు నిర్వహించడానికి ఆనిమేటర్లు, ఇతర సిబ్బంది, ఇతర గ్రూపు సభ్యులకు సంబంధించిన విషయాలను పుస్తకాల్లో నమోదు చేయడానికి ప్రత్యేకంగా స్త్రీ శక్తి భవనం అని పేరు పెట్టి నిర్మించారు కానీ అందులో ఎలాంటి సమావేశాలు కాని ఇతరాత్ర కార్యక్రమాలు నిర్వహించకుండానే అద్వానంగా తయారైంది. ఫ్లోరింగ్‌తోపాటు కిటికీలు పాడైన వాటిని మరమ్మత్తు చేయించడంతోపాటు రంగులు వేయించి దాన్ని మరమ్మత్తులు చేయించుకుంటే తలక్షలాది విలువైన భవనం స్త్రీలకు అనుకూలంగా ఉంటుంది. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు చొరవ తీసుకుని స్త్రీ శక్తి భవనంకు డబ్బులు కేటాయించి మరమ్మత్తు చేయించాలని మహిళా సంఘ సభ్యులు కోరుతున్నారు.

## నేడు చంద్రన్న సుఖీభవ కార్యక్రమనికి ట్రాక్టర్‌తో తరలిరండి

అమరాపురం ఆగస్టు 4 ప్రభాతవార్త



సహకార సంఘం అధ్యక్షుడు గణేష్

మడకశిరలో స్థానిక ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి ఆదేశాల మేరకు నిర్వహించే చంద్రన్న సుఖీభవ కార్యక్రమానికి మండలంలోని కూటమి కుటుంబ సభ్యులు రైతులు ప్రత్యేక ట్రాక్టర్ల ద్వారా తరలి వెళ్లాలని అమరాపురం మండల సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ తెలిపారు. మడకశిరలో నేడు మంగళవారం ఉదయం 10 గంటలకు అమరాపురం మండల రైతులు మరియు కూటమి కుటుంబ సభ్యులు రైతులు తమ తమ ట్రాక్టర్లతో మడకశిరలో జరుగు చంద్రన్న సుఖీభవ కార్యక్రమానికి ట్రాక్టర్ ర్యాలీకి విధిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ లీడర్లు జడ్పిటిసిలు సింగల్ విండో డైరెక్టర్లు ఎంపిటీసీలు సర్పంచులు మాజీ కన్వీనర్ అనుబంధ సంఘాల నాయకులు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు డీలర్లు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు అధిక సంఖ్యలో రావాలని మనవి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ తెల్లచొక్కా మరియు తెల్ల పంచ ఆకుపచ్చ రుమాలు ధరించి రావాలని వారు కోరారు

## యోగ పోటీలలో విద్యార్థులకు బంగారు పతకాలు

వజ్రకరూరు ఆగస్టు 4 ప్రభాతవార్త



విద్యార్థులను ప్రశంసిస్తున్న ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు

యోగాన భారత్ ఆధ్వర్యంలో ఉరవకొండ పట్టణంలోని సెంట్రల్ స్కూల్ ఆవరణలో ఆదివారం నిర్వహించిన సబ్ జూనియర్ యోగ పోటీలలో మండలంలోని చిన్నహోతురు పాఠశాలకు చెందిన విద్యార్థులు మీరు బంగారు పతకాలు ఒక వెండి, కాంస్య పతకాన్ని పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. లెగ్ బ్యాలెన్సింగ్ విభాగంలో నవీన్, అథ్లెటిక్ వ్యక్తిగత యోగా విభాగంలో వైష్ణవి, అథ్లెటిక్ జంట భాగంలో సంతోష్, చరణ్ లు బంగారు పతకాన్ని, క్రిస్టిన్ బాడీ యోగాసనం విభాగంలో వెండి పతకాన్ని దిలీప్, సాజిదా కాంస్య పథకాలను సాధించి, ప్రశంస పత్రాలు అందుకున్నట్లుఆయన తెలిపారు. వీరందరూ సెప్టెంబర్ లో జరిగే రాష్ట్రా స్థాయి పోటీలలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడితోపాటు పీడీ ప్రభాకర్, ఉపాధ్యాయులు ప్రశంసించారు.

## నేటి తరానికి కామర్స్ ఎంతో ఉపయోగకరం




విద్యార్థికి బహుమతి అందజేస్తున్న వెంకటరమణ

పుట్టపర్తి టౌన్, ఆగస్టు 4, ప్రభాతవార్త

ఒక దేశం అభివృద్ధిని శాసించే స్థాయికి కామర్స్ విభాగం చేరిందని నేటి తరానికి కామర్స్ ఎంతో ఉపయోగకరమని ఎస్ కే యూనివర్సిటీ పరీక్షల సంచారకులు వెంకటరమణ పేర్కొన్నారు. పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి మంగళకర విద్యాసంస్థలలో కామర్స్ డే ను సోమవారం అధ్యాపకులు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్.కె యూనివర్సిటీ పరీక్ష సంచాలకులు వెంకటరమణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కామర్స్ యొక్క ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఉపాధి రంగం ,జాతీయ ఆదాయ అభివృద్ధిలో కామర్స్ పాత్ర ఎంతో ఉందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో ,మంగళకర విద్యాసంస్థల మేనేజింగ్ ట్రస్ట్ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ ఆర్య ప్రకాష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు, బుక్కపట్నం డిగ్రీ కళాశాల కామర్స్ అధ్యాపకులు ఓబులేష్, మంగళకర విద్యాసంస్థల ఏ వో జయచంద్ర రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదిగి కుటుంబానికి తోడుగా నిలవాలి

### ఆర్డిటి మహిళ సాధికార విభాగపు డైరెక్టర్ విశాల ఫెర్రర్



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డిటి మహిళా సాధికార విభాగపు డైరెక్టర్ విశాల ఫెర్రర్

బత్తలపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త

మహిళలు ఆర్థికంగా నిలబడి కుటుంబ అవసరాలకు తోడుగా నిలవాలని ఆర్డిటి మహిళా సాధికార విభాగపు డైరెక్టర్ విశాల ఫెర్రర్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆర్ డి టి పొదుపు మహిళలు సుమారు 1000 మంది కలిసి చైతన్య కోఆపరేటివ్ బ్యాంక్ ప్రథమ మహాసభను విశాల ఫెర్రర్ అధ్యక్షతన ఘనంగా ఆర్కె ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా సాధికారిత



సమావేశానికి హాజరైన మహిళలు

విభాగపు డైరెక్టర్ విశాల ఫెర్రర్, ఆర్ వై డి టి డైరెక్టర్ నిరంజన్, హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, రీజినల్ డైరెక్టర్ హనుమంతప్ప, ఏ టీ యల్ కృష్ణ, ఎస్టిఎల్ వెంకటేష్ అంకాల కుమార్, కావేరి, మధుసూదన్, ఫీల్డ్ ఆఫీసర్ కేశవరెడ్డి కౌన్సిలర్ శోభారాణి, అకౌంటెంట్ వెంకటేష్, సి ఓ లు రమణప్ప నాగరాజు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ నారాయణమ్మ జయలక్ష్మి, లతమ్మ, రాధా, కొండమ్మ పెద్దులమ్మ, జములమ్మ బ్యాంక్ స్టాఫ్ గీతాంజలి లక్ష్మీదేవి మంజుల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఏర్పాటు చేసుకున్న చైతన్య సొసైటీ సహకార బ్యాంక్ వచ్చే ఏడాదికి మరింత అభివృద్ధికి చేరుకోవాలన్నారు. మహిళలు పొదుపు చేసుకొని కుటుంబ పోషణకు చేయూతగా నిలవాలన్నారు. ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే మహిళల ఎదుగుదల కనిపిస్తుంది అన్నారు. ఈ మహాసభలో బ్యాంకు లాభనష్టాలు, బ్యాంకు ఉద్దేశాలు భవిష్యత్ ప్రణాళికను చర్చించుకున్నారు. క్రొత్తగా ఎంపికైన ఐదు మంది బిఓడీలు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి మహిళలందరూ సంతోషంగా కార్యక్రమాన్ని జరుపుకున్నారు.

## కాల్ మనీ కేసులో మరో ముద్దాయి అరెస్టు...!

### రిమాండుకు ఆదేశించిన జడ్జీ...!

ధర్మవరం, ఆగస్టు 4(ప్రభాతవార్త)



వడ్డీవ్యాపారస్థున్ని అరెస్టు చూపుతున్న టూటౌన్ సీఐ రెడ్డప్ప

పట్టణంలోని శాంతినగర్ లో ఈనెల 4వతేదీన వడ్డీవ్యాపారి, అతని అనుచరులు కలిసి చేనేత కార్మికుడు రమణ, ఆయన భార్య భారతిలపై దాడిచేసిన కేసులో ఏ7 ముద్దాయి గుజ్జలవిజయ్ కుమార్ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు.... చేనేత కార్మికుడురమణ, ఆయన కుటుంబసభ్యులపై వడ్డి వ్యాపారులు విచక్షణ రహితంగా దాడిచేసి చితక బాదడంతో వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏడు మందిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇదివరకే ఐదు మందిని అరెస్టు కూడా అరెస్టు చేయడం జరిగిందన్నారు.మరో ఇద్దరు ఏ1,ఏ7 ముద్దాయిలు పరారిలో ఉన్నారు. పరారిలో ఉన్న ఏ7 ముద్దాయి గుజ్జల విజయ్ కుమార్ ను ధర్మవరం రైల్వేస్టేషన్ వద్ద సోమవారం అరెస్టు చేసి జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా జడ్జి రిమాండ్ కు ఆదేశించారని సీఐ తెలిపారు. సీఐ మాట్లాడుతూ... ఎవరైనా అధిక వడ్డీల పేరుతో దౌర్జన్యం చేసి భయపెట్టిడబ్బులు వసూళ్లు చేయాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా రౌడీషీట్ కూడా ఓపెన్ చేస్తామన్నారు.

## పీఆర్సీ కమిషన్‌ను నియమించి ఐఆర్ వెంటనే ప్రకటించాలి...!

### ప్రభుత్వాన్ని కోరిన ఏపీటీఎఫ్ నాయకులు...!

ధర్మవరం, ఆగస్టు 4(ప్రభాతవార్త)



ఏపీటీఎఫ్ సభ్యత్వాన్ని చేయిస్తున్న దృశ్యం

పీఆర్సీ కమిషనన్ను నియమించి ఐఆర్ను వెంటనే ప్రకటించాలని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సానే రవీంద్రారెడ్డి డిమాండ్చేశారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని బీఎస్ఆర్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, శివానగర్, శాంతినగర్ ఉన్నతపాఠశాలలో ఏపీటీఎఫ్ సభ్యత్వాన్ని చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... నూతన పీఆర్సీ 2023 జూలై 1వతేదీనుంచి అమలులోకి రావాలినప్పటికీ ఇప్పటికి రెండేళ్లుదాటిని పీఆర్సీకమిషనను నియమించకుండా నిర్లక్ష్యం చేస్తూ ఉపాధ్యాయ, ఉద్యోగ లోకానికి తీవ్ర నిరాశకు గురిచేస్తోందన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి పీఆర్సీ కమిషన్ ను నియమించి మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. బదిలీలు, ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయుల పొజిషన్ ఐడిల సమస్యను పరిష్కరించి వెంటనే జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ పట్టణ అద్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ.. మూడు డీఏలు బకాయిఉన్నప్పటికి ఒక్క డీఏ కూడా ఇవ్వకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. బోధనేతర పనులు రద్దు చేసి ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ పట్టణ ప్రధానకార్యదర్శి జగదీశ్, నాయకులు ప్రకాశ్, రమేశ్బాబు, అమానుల్లా, గోపీ, వెంకటేశ్, శేఖర్, అం జినాయక్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలపై ర్యాలీ

రామగిరి, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండల కేంద్రమైన రామగిరిలో సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్స వాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో తహశీల్దారు రవికుమార్, ఎంపిడిఓ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లలితాకిరణ్‌తో అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు ఈ కార్యక్రమంలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. తల్లిపాలే బిడ్డకుశ్రేష్టమని, బిడ్డల వ్యాధినిరోధకశక్తి పెరగాలంటే తల్లిపాలే ముఖ్యమన్నారు. తల్లిపాలు బిడ్డ హక్కు అని తదితర నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధానకూడలిలో మావనహారం ఏర్పాటుచేసి తల్లిపాల ప్రాధాన్యత గురించి మాట్లాడారు. బిడ్డ ఆరోగ్యంగా ఎదగాలంటే తల్లిపాలు ముఖ్యమని అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



మనవహారం నిర్వహిస్తున్న అధికారులు

## అధికారులే సరిగ్గా రారు..ఇక సమస్యలను ఎవరు పరిష్కరిస్తారు..?!

### -ప్రజా సమస్యల పరిష్కార వేదికకు పలు శాఖల అధికారుల డుమ్మా

ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కార వేదికకు కొన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది మాత్రమే హాజరైన దృశ్యం

వివిధ శాఖల అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఉరవకొండలో అభాసుపాలవుతోంది. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి షరా మామూలే అన్న చందంగా వివిధ శాఖల అధికారులు డుమ్మా కొట్టారు. కొన్ని శాఖలకు చెందిన అధికారులు హాజరుకాగా మరికొన్ని శాఖలకు చెందిన కిందిస్థాయి సిబ్బంది హాజరయ్యారు. కొందరు అధికారులు అలా వచ్చి కొద్దిసేపు ఉండి ఇలా వెళ్లిపోవడం కనిపించింది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజా సమస్యలన్నింటినీ పరిష్కరించాలన్న ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతుండగా ఇక్కడ ఎలాగో అధికారులు అందుబాటులో ఉండటంలేదని జిల్లా కేంద్రం అనంతపురంలోని కలెక్టరేట్‌లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు అర్జీలను అందజేస్తున్నారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి అన్ని శాఖలకు చెందిన అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకొని నిబంధనల మేరకు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఇందులో నిర్లక్ష్యం చేయవద్దని కలెక్టర్ పదేపదే చెబుతున్నప్పటికీ ఉరవకొండ మండలానికి చెందిన కొందరు అధికారులు కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నట్లు స్పష్టమౌతోంది. ఈకార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్ బాషా, ఏవో బి.రామకృష్ణుడు, ఎంఈవో హెచ్.ఈశ్వరప్ప, జీబీసీ ఏఈఈ షర్ఫుద్దీన్, వెలుగు ఏపీఎం శివయ్య, ఆర్‌డబ్ల్యూఎస్, సాంఘిక సంక్షేమం, ఆర్‌అండ్‌బీ, స్వచ్ఛభారత్, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కడుపులు మాడ్చుకొని పనిచేయలేకున్నాం.. వేతనాలు పెంచండి..!

### -మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు క్లాప్ మిత్రల ధర్నా -సాధారణ సమావేశంలో చర్చించి న్యాయం చేస్తామన్న సర్పంచ్, కార్యదర్శి



మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం గేటు ముందు బైటాయించి ధర్నా నిర్వహిస్తున్న క్లాప్ మిత్రలు

ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త



క్లాప్ మిత్రలతో మాట్లాడుతున్న సర్పంచ్ మీనుగ లలిత, కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్

చాలీచాలని జీతాలతో కడుపులు మాడ్చుకొని పనిచేయడం కష్టంగా ఉందని తమకు కనీస వేతన చట్టం కింద 21,000 రూపాయలు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ క్లాప్ మిత్రలు సోమవారం ఉదయం ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తడి, పొడి చెత్త సేకరణ రిక్షాలను కార్యాలయం ప్రధాన గేటుకు అడ్డుపెట్టి అక్కడే బైటాయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు క్లాప్ మిత్రలు మాట్లాడుతూ పంచాయతీలో పనిచేస్తున్న 36 మందికి ఒక్కొక్కరికి నెలకు కేవలం 6,000 రూపాయలు వేతనం ఇస్తున్నారని పెరిగిన ధరలతో ఆ వేతనంతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందని తమకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. వేతనాలు పెంచేంత వరకు విధుల్లోకి వెళ్లమని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే క్లాప్ మిత్రలు తమ సమస్యలను సర్పంచ్ మీనుగ లలిత, కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ దృష్టికి తీసుకెళ్లగా వారు మాట్లాడుతూ క్లాప్ మిత్రలకు ప్రత్యేకంగా జీతాల బడ్జెట్ లేదని పంచాయతీకు వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులతో ప్రతినెలా పెండింగ్ లేకుండా వేతనాలు అందిస్తున్నామన్నారు. వేతనాలు పెంపు విషయమై త్వరలోనే జరిగే పంచాయతీ సాధారణ సమావేశంలో వార్డు సభ్యులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకొని న్యాయం జరిగేలా చూస్తామన్నారు. అనేక పంచాయతీల్లో క్లాప్ మిత్రలు విధుల్లో లేరని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని యథావిధిగా విధులు నిర్వహించాలని సూచించారు.

## పనిచేయని సెల్ ఫోన్లు.. మాకొద్దు మాకొద్దు, అంగన్వాడి టీచర్స్



నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు నాయకులు అంగన్‌వాడీ టీచర్లు

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి ఐసిడిఎస్ కార్యాలయం పరిధిలో ఉన్న, రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి, మండలాలకు చెందిన అంగన్వాడి టీచర్స్, చెన్నేకొత్తపల్లి కార్యాలయానికి చేరుకొని పనిచేయని, సెల్ ఫోన్లు మాకొద్దని ఐసిడిఎస్ అధికారులకు, సిఐటియు ఆధ్వర్యంలో అప్పజెప్పడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియుసి నాయకులు లింగన్న మాట్లాడుతూ.. అంగన్వాడీలకి 2022లో ఫోన్ ఇచ్చారని, ఇప్పుడు, అవి 90 శాతం ఫోన్లు చెడిపోయాయాని యాపులకు నిర్వహణకు కావలసిన నెట్ స్పీడ్ ఇవ్వలేదని, వారికి ఎటువంటి ట్రైనింగు లేదని, గ్రామాల్లో మారుమూల ప్రాంతాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో అసలు సిగ్నలే ఉండదు. కానీ లబ్దిదారుల రిజిస్ట్రేషన్, సరుకుల పంపిణీ, మొత్తం ఆన్లైన్ ద్వారానే జరగాలని అధికారులు పెట్టే ఒత్తిడితో ప్రీస్కూల్ దెబ్బతింటుంది. దీనివల్ల రాబోయే కాలంలో అంగన్వాడి సెంటర్‌కి వచ్చే లబ్ధిదారులు, పిల్లలు తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. కావున, లబ్దిదారులకు గతంలో వలె సంతకం పెట్టించుకుని సరుకులు ఇవ్వాలని, అంగన్వాడీలకు, గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఎఫ్ఆర్ఎస్ పెట్టి లబ్దిదారులకు ఆహారం అందకుండా సెంటర్లకు మరింత దూరం చేసే పని ప్రభుత్వం వేగవంతం చేయడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.



సెల్‌ఫోన్‌లను చూపుతున్న అంగన్‌వాడీ టీచర్లు

## వరుణ దేవుని కోసం అమ్మవారిని పూజిస్తున్న భక్తులు

తాడిమర్రి ఆగస్టు 4 (ప్రభాతవార్త)



ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న అమ్మవారు

వరుణ దేవుని కరుణాకటాక్షాల కోసం సోమవారం పిన్నదరి గ్రామ సమీపంలో భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా కొండ పైనవెలసిన అక్కదేవతలకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. పిన్నదరి, భీమరాయుని పేట, పూల ఓబయ్య పల్లి, పుల్లా నారాయణ పల్లి, ఏకపాదం పల్లి, గుంజే పల్లి గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై భజన కార్యక్రమాలు నిర్వహిస్తూఅక్కమ్మ గారి కొండ చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం అక్కదేవతలను వెండి ఆభరణాలతో పాటు ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అక్కదేవతలకు ప్రత్యేక పూజలు చేయడం వల్ల సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని భక్తులప్రగాఢ విశ్వాసం, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరైన భక్తులకు అక్కదేవతల సన్నిధిలో తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రైస్ పట్టివేత...!

ధర్మవరం రూరల్ ఆగస్టు 4 ప్రభాతవార్త



పిడిఎస్ రైస్‌ను స్వాధీన పరుచుకున్న సిఎస్‌డిటి కేశవ నాయుడు ఎస్ఐ శ్రీనివాసులు

అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రైస్ ను ధర్మవరం రూరల్ ఎస్సై శ్రీనివాసులు స్వాధీన పరుచుకున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేసిన సమాచారం మేరకు ధర్మవరం మండల పరిధిలోని సీతారాంపల్లి క్రాస్ వద్ద సోమవారం ఉదయం 7 గంటల సమయం లో అక్రమంగా పిడిఎస్ రైస్ సమాచారం మాకు అందడంతో ఆ సమాచారాన్ని రెవెన్యూ అధికారి సి ఎస్ డి టి కేశవనాయుడు వీఆర్వోలకు చేరవేసి మా సిబ్బందితో పాటు అక్రమంగా తరలిస్తున్నటువంటి 341 బ్యాగుల్లో 170.50 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనపరచుకున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలియజేశారు. ఈ అక్రమ రవాణాకు పాల్పడిన వారిలో బుక్కపట్నం మండలానికి చెందిన గుజ్జుల సతీష్ (డ్రైవర్) సోమందేపల్లి కు చెందిన నరేష్, చెన్నేకొత్తపల్లికి చెందిన సద్దాంల పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలియజేశారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు మంచి సెల్ ఫోన్ లను అందించండి

గుడిబండ ఆగష్టు 4 ప్రభాతవార్త



సమావేశమైన అంగన్వాడీ కార్యకర్తలు

ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగ న్వాడి కేంద్రాలకు నాణ్యమైన సెల్ ఫోన్ లను సరఫరా చేయా లని మండలంలోని అంగన్వాడి కార్యక ర్తలు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గుడిబండ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సోమవారం మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు సమావేశమై ప్రభుత్వం గతంలో ఇచ్చిన సెల్ ఫోన్లు సరిగా పనిచేయడం లేదని దీంతో తాము తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఫోన్లు సక్రమంగా పనిచేయకపోవడంతో ఆ సెల్ ఫోన్ లను తిరిగి ప్రభుత్వానికి ఇస్తున్నామని, అలాగే మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఫేస్ యాప్ లను తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు మహదేవమ్మ, లక్ష్మీదేవి తదితర అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయితీ రోడ్డు కాంట్రాక్టర్‌ను బెదిరించినందుకు కేసు నమోదు

కొత్తచెరువు ఆగస్టు 4 ప్రభాతవార్త

ఇరగంపల్లి గ్రామానికి చెందిన కొంత మంది రైతులు పంచాయతీ రోడ్డు విషయంపై క్లాస్ వన్ కాంట్రాక్టర్ రమణారెడ్డిని బెదిరించడంతో ఆయన పోలీస్ స్టేషన్లో సిఐ జీఎం శంకర్ ఫిర్యాదు చేశారుకొత్తచెరువు మండలం లోని ఇరగంపల్లి నుండి తలమర్లకు పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ వారు నాబార్డ్ నిధుల ద్వారా తారు రోడ్డు వేస్తున్నాం గా దానిని ఇరగంపల్లి గ్రామానికి చెందిన అంకె రామంజి, కుంపటి శివలింగం, అనంతపురం జిల్లా కంబదూరు గ్రామానికి చెందిన వరలక్ష్మి మరియు కోగర శివకుమార్ అనువారు సదరు రోడ్డు కాంట్రాక్టర్ మూడమాల రమణారెడ్డి కూలివాళ్లతో పని చేయిస్తుండగా అతనినీ పని చేయనీయకుండా అడ్డుకొని అతని బెదిరించినారని రాబడిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనది.

## ఏపీఎస్పీ, కానిస్టేబుల్ గా తలారి వీరేంద్ర

తాడిమర్రి ఆగస్టు 4 (ప్రభాతవార్త)



కానిస్టేబుల్‌గా ఎన్నికైన తలారి వీరేంద్ర

మండల పరిధిలోని మరువపల్లి గ్రామంలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలలో ఆణిముత్యాలు వికసించాయి. మరువపల్లి గ్రామానికి చెందిన తలారి సంజీవరాయుడు శాంతమ్మల కుమారుడు తలారి వీరేంద్ర కానిస్టేబుల్‌గా ఉత్తీర్ణత సాధించి తల్లితండ్రుల కలలను సాకారం చేశారు. రెక్కాడితే గాని పూట గడవని నిరుపేద కుటుంబంలో జన్మించిన తలారి వీరేంద్ర,కష్టపడి చదివి డిగ్రీ పూర్తి చేశారు. ఏపీ ఎస్పీ కానిస్టేబుల్ రాత పరీక్షల తోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మెగా డీఎస్సీలో తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. మెగా డీఎస్సీ ఫలితాలు విడుదల కాకముందే గత నాలుగు రోజుల క్రితంఏపీఎస్పీ కానిస్టేబుల్ నియామకాలకు సంబంధించి ప్రభుత్వం ఫలితాలను విడుదల చేసింది. ఆ ఫలితాలలో తలారి వీరేంద్ర తోపాటు మండలంలో సుమారు పదిమంది యువకులు కానిస్టేబుల్ గా నియమితులయ్యారు. కష్టపడి చదివి కానిస్టేబుల్‌ఉద్యోగాలు సాధించిన యువకులకు వారి తల్లిదండ్రులతోపాటు మండల ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన యువకులకు స్థానిక ఎస్సై కృష్ణవేణి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువతకు ఎనలేని ప్రాధాన్యం ఉందని యువత కష్టపడి చదివితే సాధించలేనిది ఏమీ ఉండదని అన్నారు. ప్రతి ఒక్కరూ చెడు మార్గాలను వదిలి సన్మార్గంలో నడిస్తే విజయ తీరాలను చేరుకోవడం సులభతరం అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కానిస్టేబుల్ గా నియామకమైన యువకులు వృత్తిలో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కానిస్టేబుల్ గా నియమితులైన యువకులకు నేడు మండల కేంద్రంలోని గ్రంథాలయంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు లైబ్రేరియన్ సీనా నాయక్ తెలిపారు.

09ATP27_09ATP27.qxd 04-08-2025 PM 10:52 Page 1



## వీడియో కాన్ఫరెన్స్ ప్రొజెక్టర్ ఉందా ఇతర మండలాలకైనా వెళ్లాల్సిందే..!

- అది చెడిపోయి రెండు నెలలైనా పట్టించుకోరా


చెడిపోయిన వీడియో కాన్ఫరెన్స్ ప్రొజెక్టర్ దృశ్యం

అగళి, ఆగస్టు 4 ప్రభాతవార్త

అగళి తహశీల్దారు కార్యాలయం లో వీడియో కాన్ఫరెన్స్ జరగాలంటే ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. అది చెడిపోయి రెండు నెలలైనా మరమ్మత్తు చేయకపోవడంతో కలెక్టర్ కానీ, రెవెన్యూ సెక్రెటరీ కానీ, తహశీల్దారుతోపాటు డిప్యూటీ తహశీల్దారు, ఆర్ఐ, వీఆర్ఓలకు వివిధశాఖల అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలు సుకోవడానికి ఇతర మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. వీడియో కాన్ఫరెన్స్‌కు వెళ్లాలంటే తహశీల్దారు కాని, ఇతరశాఖల సిబ్బందికాని అంతా రొళ్లమండలం కానీ, మడకశిర మండలానికి కానీ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. సత్వరమే మరమ్మత్తు చేయాలి.

## ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సేవల విస్తరణ...!

**అధునాతన వైద్య సదుపాయాలతో ప్రజలకు అందుతున్న ఉచిత సేవలు.**

ధర్మవరం, ఆగస్టు 04 (ప్రభాతవార్త)


డయాలసిస్ సెంటర్లో రోగులను పరామర్శిస్తున్న బీజేపీ నాయకులు

ధర్మవరం పోతుకుంట ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద ఉన్న నూతన ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్‌లో అత్యాధునిక వైద్య సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలో గత సంవత్సరం 5 పడకలతో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించామని, రోగుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా ఒక్క సంవత్సరంలోనే మరో 5 పడకల మిషన్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసి ఉచితంగా సేవలు ప్రారంభించామని తెలిపారు. ఈరోజు బీజేపీ నాయకులు హరీష్ ఆసుపత్రిలో ప్రత్యేకంగా పర్యటించి నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ యంత్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ, ఇంతకు ముందు ప్రైవేట్ ఆసుపత్రులకు లేదా దూరప్రాంతాలకువెళ్లి వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చేదని. ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన డయాలసిస్ సేవలు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని ప్రాధాన్యంగా తీసుకొని పట్టణాలతో పాటు పల్లెల్లో కూడా అత్యవసర వైద్య సదుపాయాలను విస్తరించే దిశగా పలు చర్యలు తీసుకుంటున్నదని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా అనేకమంది పేద, మధ్యతరగతి, కిడ్నీరోగులకు పెద్దఊరట లభిస్తోందన్నారు.రాష్ట్రఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్‌యాదవ్‌మార్గదర్శకత్వంలో ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికీకరిస్తూ, సాధారణప్రజలకు నాణ్యమైనవైద్య సేవలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మరియు మంత్రి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు లారీలు ఢీకొని డ్రైవర్ మృతి

- గడేకల్లువద్ద జాతీయ రహదారిలో తెల్లవారుజామున ఘటన
- మృతుడు ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడిగా గుర్తింపు


లారీ కేబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను బయటకు తీస్తున్న స్థానికులు

ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త


మృతి చెందిన ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన జితేంధర్‌కుమార్

ఉరవకొండ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలోని విడపనకల్లు మండలం గడేకల్లు గ్రామంవద్ద జాతీయ రహదారిలో సోమవారం తెల్లవారుజామున రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొని జరిగిన ప్రమాదంలో ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన డ్రైవర్ జితేంధర్‌కుమార్ (35) మృతి చెందాడు. పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...కర్నాటక రాష్ట్రంలోని జిందాల్ స్టీల్ ఫ్యాక్టరీ నుండి జమ్మలమడుగుకు స్టీల్ (ఇనుప కడ్డీలు) లోడ్‌తోవెళుతున్న లారీ గుంతకల్లు నుండి బళ్లారికు కట్టెల లోడ్‌తో వెళుతున్న లారీ తెల్లవారుజామున 5గంటలసమయంలో పరస్పరం ఢీకొనడంతో రెండు లారీలక్యాబిన్లు నుజ్జునుజ్జు అయ్యాయి. దీంతో జిందాల్ నుండి స్టీల్ లోడ్‌తో వెళుతున్న లారీక్యాబిన్‌లో ఇరుక్కుపోయినడ్రైవర్ జితేంధర్‌కుమార్‌ను స్థానికులు అతికష్టంమీద బయటకుతీసి గుంతకల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ కొద్దిసేపటికే మృతి చెందాడు. కట్టెల లోడ్‌తో వెళుతున్న లారీకు చెందిన డ్రైవర్, క్లీనర్లు ఈ ప్రమాదం నుండి సురక్షితంగా బయటపడ్డారు. విడపనకల్లు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని జాతీయ రహదారిలో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చర్యలు చేపట్టారు. ప్రమాదంలో మృతిచెందిన ఉత్తర్‌ప్రదేశ్‌రాష్ట్రానికిచెందిన డ్రైవర్ జితేంధర్‌కుమార్‌కు భార్య,ముగ్గురు పిల్లలుఉన్నారు. మృతదేహానికిపోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని పోలీసులు తెలిపారు.

## చల్లా కిషోర్ చౌదరి బదలీ ఘనంగా వీడ్కోలు

కనేకల్లు ఆగస్టు 04 ప్రభాతవార్త

కణేకల్ మండల కేంద్రంలోని ఉప ఖజానా కార్యాలయం లో 2016నుండి 25వరకు 9సంవత్సరాలు పైబడి సుదీర్ఘంగా సీనియర్ అకౌంటెంట్ గా విధులు నిర్వహించి మచ్చలేని ఉద్యోగిగా పేరు తెచ్చుకున్న చల్లా కిషోర్ చౌదరి బదిలీ వీడ్కోలు సభ సోమవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఉప ఖజానా అధికారి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ తోటి అన్ని ప్రభుత్వశాఖల ఉద్యోగులతో, ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులు పెన్షనర్స్ తో సత్సంబంధాలు కలిగి అందరిలో ఒకడిగా మెలిగిన, కణేకల్ ఎన్జీవో సంఘ అధ్యక్షులు పనిచేసిన చల్లా కిషోర్ చౌదరి పనితీరు అమోఘం కొనియాడారు, అకౌంటెంట్ రాజేష్, ఏపీవో సుధాకర్, అగ్రికల్చర్ సీనియర్ అసిస్టెంట్ ఆనందరాజు, ఏపీటీఎఫ్ టీచర్ వెంకటేష్,ఎంపీడీఓ ఆఫీస్ టైపిస్ట్ భాస్కర్, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ రాజు, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ మారుతీప్రసాద్,, పంచాయతీ కార్యదర్శి జాఫర్ శివయ్య, వన్నూరుస్వామి, తుపదమ్మ తదితరులు పాల్గొని కిషోర్ చౌదరి సేవలకు ఘనంగా సన్మానం, వీడ్కోలు పలికారు


బదిలీపై వెళ్తున్న చల్లా కిషోర్ చౌదరికి సన్మానం

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాలు అందుతాయి

**సాంకేతిక కారణాలతో రాని వాటిపై ఆందోళన వద్దు**

**మీ సమస్య మా బాధ్యత కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్**

**అప్రాచెరువులో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన శ్రీరామ్**

బత్తలపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త


ప్రజలనుండి అర్జీలు స్వీకరిస్తున్న పరిటాల శ్రీరామ్

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పథకాలు అందుతాయని, అయితే సాంకేతిక కారణాలతో రాకపోతే వాటిని పరిష్కరించే బాధ్యత ను మేము తీసుకుంటామని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. సోమవారం మండలం లోని అప్రాచెరువు గ్రామంలో జరిగిన మీ సమస్య మా బాధ్యత కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. గ్రామంలో ప్రజలు తమ సమస్యల్ని చెప్పుకునేందుకు పెద్ద ఎత్తున వచ్చారు. ప్రధానంగా ప్రభుత్వ పథకాలు, ఇళ్లు, ఇళ్ల పట్టాలు వంటి వాటి మీద అర్జీలు ఎక్కువగా వచ్చాయి. ప్రతి ఒక్కరితో శ్రీరామ్ ఓపిగ్గా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. స్థానిక అధికారులు పరిష్కరించే వాటిని నిర్ణీత గడువులోగానే పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఇందులో ప్రతి అర్జీదారునికి స్థానిక నాయకులు బాధ్యత తీసుకుని.. వారి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారన్నారు. కొంత మందికి ప్రభుత్వం నిబంధనల ప్రకారం పథకాలు అందలేదని.. ఇందులో మ్యాపింగ్ సమస్య ఉందన్నారు. దీనిపై ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందన్నారు. సాంకేతిక కారణాలతో రాని వాటికి వీలైనంత త్వరగా పరిష్కారం చూపిస్తామన్నారు. విధానపరమైన నిర్ణయాల మీద కూడా శ్రీరామ్ అర్జీదారులకు స్పష్టతనిచ్చారు. ఇళ్లు, ఇళ్ల పట్టాల విషయంలో ఆందోళన వద్దని.. కచ్చితంగా త్వరలోనే ప్రభుత్వం ప్రకటన ఉంటుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అందుకున్న వారి అభిప్రాయాలను కూడా శ్రీరామ్ తెలుసుకున్నారు. త్వరలోనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అయ్యప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను నిలబెట్టుకుంటున్న కూటమి ప్రభుత్వం...!

ధర్మవరం, ఆగస్టు4(ప్రభాతవార్త)


ప్రజల నుంచి అర్జీలు తీసుకుంటున్న టీడీపీ నాయకులు

ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒకదానితర్వాత మరొకటి నెరవేర్చుతున్నారని ఏపీసీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతంకాటమయ్య పేర్కొన్నారు. పట్టణంలోని 33వ వార్డులో మీ సమస్యమా బాధ్యత కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అర్జీలను పరిశీలించి కొన్నింటిని అక్కడే ఉన్న సచివాలయ సిబ్బంది ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చం ద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేస్తున్నారన్నారు. సూపర్సిక్స్ హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా సం క్షేమపథకాలన్నీ అర్హులందరికి చేరధమే లక్ష్యమన్నారు. అదే బాటలో నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ కూడా నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పణికుమార్, భీమనేని ప్రసాదానాయుడు, మాధవరెడ్డి, నాగూర్ స్సేన్, రాళ్లపల్లిషరీఫ్, కరెంటు ఆది, గోసల శ్రీరాములు, కేతినేని రాజ, ముతకూరు బీటీ, విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు నాగూర్ ఉమర్ పాల్గొన్నారు.

## విద్యార్థులు పాఠ్యపుస్తకాలతోపాటు రాజ్యాంగాన్ని చదవాలి

-ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ డివిజనల్ సభ్యులు డాక్టర్ ఎస్.హరప్రసాద్ యాదవ్

-ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీలో రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ డివిజినల్ సభ్యులు డాక్టర్ ఎస్.హరప్రసాద్ యాదవ్

బ ా ం త్ రాజా ంగం కేవలం ప్రమాణ గ్రంథం కాదని 142 కోట్ల మంది భారతీయు ల త ల రా త ల ను మార్చే శాసన గ్రంథమని విద్యార్థులు పాఠ్యపుస్త కా ల తో పా టు రాజ్యాంగాన్ని చదవాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ డివిజనల్ సభ్యులు డాక్టర్ ఎస్.హరప్రసాద్ యాదవ్ సూచించారు. ఉరవకొండ నియోజక వర్గంలోని విడపనకల్లు మండలంలోని ఏపీ మోడల్ జూనియర్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు భారత రాజ్యాం గంపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.హరి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమైన భారతదేశ రాజ్యాంగంలో బడుగు బలహీన వర్గాలకు చేయూతనిచ్చే అనేక అంశాలు ఉన్నాయని, సంపూర్ణ భారతీయ పౌరునిగా మార్చే శక్తి ఒక్క భారత రాజ్యాంగానికి మాత్రమే ఉందన్నారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాలలో విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సామాజిక కార్యకర్త నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల విశిష్టత గూర్చి మహిళలందరికీ అవగాహన కల్పించండి

-ఫ్లెక్సీ ఆవిష్కరణలో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా

ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త


తల్లిపాల వారోత్సవాలు ఫ్లెక్సీ ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా తదితరులు

తల్లిపాల విశిష్టత గురించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలందరికీ అవగాహన కల్పించాలని తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా సూచించారు. పట్టణంలోని స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఆయన ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, వివిధ శాఖల అధికారులతో కలిసి తల్లిపాల వారోత్సవాల ఫ్లెక్సీను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా మాట్లాడుతూ తల్లిపాలు శిశువులకు అమృతంతో సమానమని బిడ్డ ఎదుగుదలకు, ఆరోగ్యానికి ఎంతో అవసరం అన్నారు. తల్లిపాలు మాత్రమే శిశువుకు అవసరమైన అన్ని పోషకాలను అందిస్తాయని వివిధ రకాల వ్యాధుల నుండి రక్షిస్తాయన్నారు. 6 నెలల వరకు బిడ్డకు తల్లిపాలనే ఇవ్వాలని ఆ తరువాతనే అదనపు పోషకాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అరుణ, రాజేశ్వరి, శ్రీదేవి, వివిధ శాఖలకు చెందిన మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మీ సమస్య మా బాధ్యత కు విశేష స్పందన

- కక్కలపల్లి లో ప్రజల నుంచి అర్జీల స్వీకరణ.



మీ సమస్యలు మా బాధ్యత కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, అగస్ట్ 04 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి పంచాయతీ పరిధిలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాలమేరకుమీసమస్యమా బాధ్యత కార్యక్రమం టిడిపి నాయకులుసోమవారం కక్కలపల్లిక్లస్టగ్రేడ్1 పంచాయతీ కార్యదర్శి యూ.హిదయతుల్లాతో కలసి నిర్వహించి ప్రజలను వారి సమస్యలను అడిగి తెలుసుకుని నమోదు చేసుకుని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగానాయకులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రజల వద్దకే వచ్చి వారి సమస్యలనుతెలుసుకుని నమోదుచేసుకొనిపరిష్కరించడంకోసమే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మీ సమస్య మా బాధ్యత కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడంజరిగిందన్నారు. ముఖ్యంగా కూటమి ప్రభు త్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు,పింఛన్లు,ఇళ్లస్థలాలు అర్హులందరికీ అందించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్య లపై నాయకులకు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మండల కన్వీనర్ ,క్లస్టర్ ఇంచార్జ్ చల్లా జయకృష్ణ,నారాయణస్వామి, శంకర్, పూజారప్ప, వలి, ప్రకాష్, సుధాకర్, మధు, డీలర్లు వెంకటేష్, మసూద్, రాజు, అన్వార్, సచివాలయం సిబ్బంది,మరియు గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం డిప్యూటీ సీఎం, పరిటాల రవి చిత్రపటాలకు పాలాభిషేకం

అనంతపురం రూరల్, అగస్ట్ 04 ప్రభాతవార్త


పాలాభిషేకం,ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న దృశ్యం

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కీర్తిశేషులు మాజీ మంత్రి పరిటాల రవి చిత్ర పటాలకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ అమోంట్ పడిన రైతులతో కలిసి టిడిపి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. అనంతపురం రూరల్, మండలం మన్నిల పంచాయతీ పరిధిలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు మీసమస్యమా బాధ్యత కార్యక్రమం టిడిపి నాయకులు సోమవారం గ్రామసర్పంచ్,త్రీలోక్నాథ్‌తో కలసి నిర్వహించి ప్రజలను వారిసమస్యలనుఅడిగితెలుసుకుని నమోదు చేసుకుని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రజల వద్దకే వచ్చి వారి సమస్యలను తెలుసుకుని నమోదుచేసుకొని పరిష్కరించడం కోసమే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మీ సమస్య మా బాధ్యత కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా కూటమి ప్రభు త్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, పింఛన్లు, ఇళ్లస్థలాలు అర్హులందరికీ అందించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్య లపై నాయకులకు అర్జీలు అందజేశారు. అనంతరం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ అమోంట్ పడిన రైతులతో కలిసి సీఎం, డిప్యూటీ సీఎం, కీర్తిశేషులు మాజీ మంత్రి పరిటాల రవీంద్ర చిత్రపటాలకు నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండలకన్వీనర్,జింకసూర్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి షేక్షావలి నాయుడు క్లస్టర్ ఇంచార్జ్ రాగే మురళి సింగల్ విండో అధ్యక్షులు లక్ష్మీనారాయణ సర్పంచ్ త్రిలోక్ నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షులు రామ్మోహన్ , డీలర్స్ రాము వెంకట్ రాముడు సూరి బయన్న అల్లు రామాంజి, పంచాయతీ కార్యదర్శి సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎన్ కుంటలో మీ సమస్య మా బాధ్యత


ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, అగస్ట్ 04 ప్రభాత వార్త

అనంతపురం రూరల్ మండలం ఎన్ ఎన్ కుంట పంచాయతీ పరిధిలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాలమేరకుమీసమస్యమా బాధ్యత కార్యక్రమం టిడిపి నాయకులుసోమవారం పంచాయతీ కార్యదర్శితో కలసి నిర్వహించి ప్రజలనువారిసమస్యలనుఅడిగితెలుసుకుని నమోదు చేసుకుని ప్రజల నుంచిఅర్జీలుస్వీకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రజల వద్దకే వచ్చి వారి సమస్యలనుతెలుసుకుని నమోదుచేసుకొనిపరిష్కరించడంకోసమే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మీ సమస్య మా బాధ్యత కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడంజరిగిందన్నారు. ముఖ్యంగా కూటమి ప్రభు త్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు,పింఛన్లు,ఇళ్లస్థలాలు అర్హులందరికీ అందించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్య లపై నాయకులకు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమములో ,క్లస్టర్ ఇంచార్జ్ పాము రాయి రఘు, రాప్తాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుల్లెట్ రఫీ, పంచాయతీ కార్యదర్శి రవళి, వీఆర్వో రమేష్,సచివాలయం సిబ్బంది,మరియు గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తచెరువు సమగ్ర చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమంకి మంత్రికి ఆహ్వానం...

కొత్తచెరువు ఆగస్టు 4 ప్రభాతవార్త

కొత్తచెరువు సమగ్ర చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మ్మ ను రిటైర్డ్ హెడ్మాస్టర్ అప్పన్న గారి వెంగన్న మాజీ సర్పంచ్ శివప్రసాద్ చౌదరి శీనా చౌదరి అంగడి చెన్నప్ప తదితరులు పెనుగొండ లోని ఆమె స్వగృహంలో కలసి సాధనంగా ఆహ్వానించారు ఈ మేరకు మంత్రి స్పందించి ఇలాంటి మంచి కార్యక్రమానికి ఖచ్చితంగా హాజరవుతారని హామీ ఇచ్చినట్లుగా ఆయన తెలిపారు శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఈ నెల 9వ తేదీ శనివారం రిటైర్డ్ హెడ్మాస్టర్ అప్పన్న గారి వెంగన్న ఇటీవల నూతనంగా రూపొందించిన కొత్తచెరువు గ్రామంలో ఉన్న హజరత్ మస్తాన్ వలి దర్గా, రేణుక ఎల్లమ్మ గుడి చరిత్ర , సోమనాథ్ ఆలయంలో ఉన్న ధర్మ గంట యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ శ్రీ భగవాన్ సత్య సాయి బాబా కొత్తచెరువు కొన్న అనుబంధాన్ని, గ్రామంలో ఉన్న పురాతన, ఆలయాల యొక్క విశిష్టతను సమగ్రంగా వివరిస్తూ కొత్తచెరువు సమగ్ర చరిత్ర అను పేరుతో ఒక నూతన పుస్తకాన్ని రూపొందించడం జరిగింది , అందులో భాగంగా కొత్తచెరువు సమగ్ర సమగ్ర పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడును ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రముఖులు హాజరుకానున్నారని ఆయన తెలిపారు.

## మృతునికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాపు భారతి

కనేకల్లు ఆగస్టు 04 ప్రభాతవార్త


నివాళులర్పిస్తున్న కాపు భారతి

కణేకల్ మండలం కురుబ అమరేష్ తండ్రి కురుబ మల్లయ్య మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకున్న అనంతపురం జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సొసైటీ చైర్మన్ కాపు భారతి సోమవారం ఎర్రగుంట గ్రామానికి వెళ్లి ప్రార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.అనంతరం కురుబ మల్లయ్య పవిత్రఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తు అతను లేని లోటును భరించగలిగేశక్తిని ఆకుటుంబానికి ప్రసాదించాలని ఆభగవంతుని మనస్ఫూర్తి గా కోరారు, కుటుంబానికి అందరూ అండగా ఉంటామని తెలిపారు.

## ట్రాక్టర్లు ర్యాలీని విజయవంతం చేయండి -బాలేపల్లి రాజు


బాలేపల్లి రాజు

గుడిబండ ఆగస్టు 4 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అందించిన అన్నదాత సుఖీభవ కు మద్దతుగా మడకశిర పట్టణంలో నేడు నిర్వహించే చంద్రన్న సుఖీభవ కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ బాలేపల్లి రాజు కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మడకశిర పట్టణంలో నిర్వహించే ట్రాక్టర్లు ర్యాలీలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు జన్మదినం వేడుకలకు తరలిరండి

కళ్యాణదుర్గం, ఆగస్టు 4 ప్రభాతవార్త


కళ్యాణదుర్గం మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు

కరువుకు నిలయమైన కళ్యాణదుర్గం నియోజకవర్గం సమగ్రంగా అభివృద్ధి చేయాలని సంకల్పంతో ఎమ్మెల్యేగా గెలుపొంది కళ్యాణదుర్గం అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న అలుపెరుగని నేత కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు జన్మదిన వేడుకలను ఈనెల 5వ తేదీ ప్రజా వేదిక ఆవరణలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు కళ్యాణదుర్గం మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి దినం మన ఎమ్మెల్యే గారి పుట్టినరోజు సందర్భంగా జరగబోయే కార్యక్రమాలు ఉదయం 10 గంటలకు ఎన్టీఆర్ భవన్లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి గజమాలతో నివాళులు అర్పిస్తారని తెలిపారు. అనంతరం 10 గంటల 20 నిమిషాలకు టీ సర్కిల్ నందు ముస్లిం సోదరులు ఎమ్మెల్యే చేతుల మీదుగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తారన్నారు. 10:30 గంటలకు గాంధీ చౌక్ నందు బంగారు వీధి షాపులవారు గజమాలతో ఎమ్మెల్యేను సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతారన్నారు.10:40 నిమిషాలకు ప్రజా వేదికలో కార్యకర్తల మధ్యలో పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటారని తెలిపారు. కావున నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## తెగిన కరెంటు తీగలు త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

కనేకల్లు ఆగస్టు 04 ప్రభాతవార్త


తెగిన విద్యుత్ తీగలు

పట్టణంలోని శ్రీ చిక్కణేశ్వర స్వామి దేవాలయం సమీపంలో ఎలక్ట్రిక ల్‌పోల్ నుండి తీగ తెగి కిందపడడంతో అటుగా వెళుతున్న ప్రయాణికులకు ఒక్కసారిగా భయాందోళనకు గుర య్యారు ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు స్థానికులు గమనించి సమాచారం అందించడంతో సబ్ స్టేషన్ లోని ఆపరేటర్ వెంటనే సప్లై నిలిపివేయడంతో ప్రమాదం తప్పింది. కనేకల్ మండలంలో ఇలా మెయిన్ సప్లై వైరు తెగడం ఇదే మొదటిసారి కాదు చాలాసార్లు తెగి కిందకు పడ్డాయి ఎన్నో ఏళ్లుగా వేసిన కరెంట్ తీగలు తుప్పు పట్టి కిందకు పడుతున్నాయి. కనేకల్ మండలంలోని మెయిన్ వైరను మార్చి కొత్త పీకలమగ్రి ప్రజల ప్రాణాలను కాపాడేసిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉంది. ప్రమాదం జరిగినా తర్వాత స్పందించడం కన్నా ప్రమాదాలు జరగక ముందే కరెంటు తీగలను మార్చితే నిండు ప్రాణాలను కాపాడిన అధికారులు అవుతారు.

## ఎంఎస్ఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రమాద బీమా బాండ్లు నాలుగో రోజు అందించాం...

- సంస్థ అధ్యక్షుడు ఎం ఎస్ ఎస్ సాధిక్ వలి.



ప్రజలకు ప్రమాద బీమా పత్రాలను అందజేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, అగస్ట్ 04 ప్రభాతవార్త

ఎంఎస్ఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రమాద బీమా బాండ్లను ప్రజలకు నాలుగవ రోజు అందజేశామని ఎంపీటీసీ మహబూబ్ బి, ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు సాదిక్ వలి పేర్కొన్నారు. సోమవారం రుద్రంపేట పంచాయతీలోని వివిధ కాలనీలో నివసించే పేద ప్రజలకు చేయించిన ప్రమాద బీమా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుద్రంపేట పంచాయతీ లో గత 18 సంవత్సరాలుగా ఎంఎస్ఎస్ సేవా సంస్థ ద్వారా అనేక ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగడం జరుగుతుందన్నారు . మళ్లీ ఇప్పుడు 17 సంవత్సరాల తర్వాత పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందులో భాగంగా రుద్రంపేట లోని పేద ప్రజలకు ఉచితంగా భీమా చేయించి ఉన్న ప్రమాద బీమా కు చెల్లించే అమోంటు తామే కడుతున్నామని పేర్కొన్నారు. మొదటి విడతలో గ్రామంలోని పేద కుటుంబాల నుంచి కుటుంబ పెద్ద కు 18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాలు వయసు గల వారికి ప్రమాద బీమా ను ఉచితంగా చేయించి, ఈ బీమా చేయించిన వారు ఎవరైనా మరణిస్తే రెండు లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని, అదేవిధంగా రెండో విడతలో 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల గల వారికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన, పథకాలకు ఉచితంగా బీమా సొమ్ముకట్టివారికిబాండ్లుఅందిస్తున్నామన్నారు. అలాగే మూడో విడతగా గ్రామంలోని పేద ప్రజలకు ఉగాది పండుగ, రంజాన్ పండుగ, కల్యాణ లగ్న మహాలక్ష్మి, నిఖా నజరానా, తక్షణ ఆర్థిక సహాయం సేవా సంస్థ ప్రజలకు అందిస్తుందని పేర్కొన్నారు. రెండు విడతల్లో చేయించిన బీమా బాండ్లను దాదాపుగా 200 కుటుంబాలకు అందజేయడంజరిగిందన్నారు.

